క్లుప్తంగా

ప్రమాణ స్వీకారం



ఏఎంసీ నూతన డైరెక్టర్‌గా ప్రమాణ స్వీకారం చేస్తున్న సిద్దేశ్

జనగామ: జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన డైరెక్టర్‌గా రఘునాథపల్లి మండలం కంచనపల్లి గ్రామానికి చెందిన పర్వ సిద్దేశ్ బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఇటీవల డైరెక్టర గాదె రమేశ్ అకాల మరణంతో డైరెక్టర్ పోస్టు ఖాళీ అయింది. ఆయన స్థానిలో స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి సహకారంతో సిద్దేశ్‌కు అవకాశం ఇచ్చారు. ఏఎంసీలో చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిద్దేశ్ నూతన డైరెక్టర్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చంద్రరెడ్డి, వైస్ చైర్మన్ కొల్లూరి నర్సింహులు, బొల్లం అజయ్, కోళ్ల రవి గౌడ్, దిలీప్ రెడ్డి, డైరెక్టర్లు నామాల శ్రీనివాస్, నాగ బ ండి రవీందర్, బొట్ల నర్సింగరావు తదితరులు ఉన్నారు.

మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ

జనగామ: అక్షయ తృతీయ, పంకజ్ బజాజ్, కవితల పెళ్లిరోజు సందర్భంగా మెన్స్‌క్లబ్ ఫ్యాషన్స్, సాలిగ్రామ్ చిట్‌ఫడ్ ప్రైవేట్ లిమిటెడ్, లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాదచారులకు మజ్జిగ ప్యాకెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ దేవాలయ చైర్మన్ విజయ్‌కుమార్ బజాజ్, లయన్ కృష్ణ జీవన్ బజాజ్, పిడిజి లయన్ కన్నా పరుశరాములు, జోన్ చైర్మన్ లయన్ పజ్జూరి జయహరి, చాంబర్ ఆఫ్ కామర్స్ గౌరవ అధ్యక్షుడు లయన్ పజ్జూరి గోపయ్య, క్లబ్ అధ్యక్షుడు ఎడమ సంజీవరెడ్డి, మర్యాల అశోక్, కాసం సుకుమార్, గోడిశాల శివరామకృష్ణ,గీతేష్ బజాజ్ పాల్గొన్నారు.

జఫర్‌గఢ్‌లో..

జఫర్‌గఢ్: మండే ఎండల దృష్ట్యా బాటసారుల దాహార్తిని తీర్చేందుకు మండల కేంద్రంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు అంచూరి యుగందర్ మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. సంఘం నాయకులు దాంశెట్టి సోమన్న, దొడ్డ రమేష్, ఇమ్మడి అశోక్, గందె మురళి, అంచూరి కమల, అంచూరి ప్రశాంత్‌తదితరులు ఉన్నారు.

ప్రమాదవశాత్తు బావిలో పడి విద్యార్థి మృతి

జఫర్‌గఢ్: దుర్గమ్మ పండుగ కోసం బంధువుల ఇంటికి వచ్చిన ఇంటర్ విద్యార్థి ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందాడు. ఈ సంఘటన మండలంలోని రేగడితండా గ్రామ శివారు టీబీతండాలో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. తండావాసులు, ఎస్సై రామ్‌చరణ్ తెలిపిన వివరాల ప్రకారం.. హనుమకొండ రెడ్డికాలనీకి చెందిన జాటోత్ పూర్ణ బంధువైన ధరంసోత్ అనిత ఇంట్లో దుర్గమ్మ పండుగ కోసం కుమారుడు అభిలాష్ (16), కూతురు అర్చనతో టీబీతండాకు ఈ నెల 29న వచ్చింది. కాగా, ఇంటి వద్ద సాయంత్రం దుర్గమ్మ పండుగ కోసం మేకను కోసేందుకు ప్రయత్నిస్తుండగా అది తప్పించుకుంది. మేకను పట్టుకునేందుకు అభిలాష్‌తో పాటు మరో యువకుడు మాలోత్ అఖిల్ పరిగెత్తారు. ఈ క్రమంలో తండాకు చెందిన భూక్య జాను వ్యవసాయ బావిలో అభిలాష్ పడిపోయాడు. గమనించిన అఖిల్ కుటుంబసభ్యులకు తెలియజేశాడు. వెంటనే వారు పోలీసులకు సమాచారం అందించడంతో ఎస్సై గజ ఈతగాళ్ల సాయంతో బావిలోంచి విద్యార్థి మృతదేహాన్ని బుధవారం ఉదయం తీయించారు. కాగా, మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

సమస్యల పరిష్కారానికి నిరంతర పోరాటం

జఫర్‌గఢ్: ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఎం నిరంతర పోరాటం చేస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు రాపర్తి రాజు పేర్కొన్నారు. తమ్మడపల్లి (జి) గ్రామంలో మేడే దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీరాములు జ్ఞాపకార్థం అతని కుమారుడు రాజు రూ.10 వేల రూపాయల విలువ చేసే టీషర్టులను, కొంత అంజయ్య తన భార్య పద్మ జ్ఞాపకార్థం గజ్జెలను కళాకారులకు అందజేయగా రాపర్తి రాజు చేతుల మీదుగా పార్టీ కార్యకర్తలు, కళాకారులకు బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మే 1వ తేదీన అన్ని గ్రామాల్లో ఎర్రజెండాలను ఎగురవేయాలని ఆయన కోరారు. పార్టీ మండల కార్యదర్శి గుండెబోయిన రాజు, వేల్పుల రవి, ఎండీ శంషోద్దీన్, పెద్ద రాములు పాల్గొన్నారు.

కార్మికుల హక్కులను కాలరాస్తున్న పాలకులు

పాలకుర్తి: పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కులను పాలకులు కాలరాస్తున్నారని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రమేష్ అన్నారు. మండలంలోని కొండపురం పెద్దతండాలో వై.ఉపేంద్ర అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.

‘పది’ ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ



నాగవైష్ణవి శ్రీజ మోక్షజ



మన్విత వైష్ణవి లావణ్య

కొడకండ్ల: పదో తరగతి ఫలితాల్లో జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉత్తమ ఫలితాలు సాధించారు. కొడకండ్ల మండలంలోని ఏడు ఉన్నత పాఠశాలల్లో 359 మంది పదో తరగతి పరీక్షలు రాయగా 358 మంది ఉత్తీర్ణులయ్యారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ప్రభుత్వ విద్యా సంస్థలన్నింటిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ ర్యాంకులను మండలకేంద్రంలోని టీజీఆర్ గురుకుల విద్యార్థులు దక్కించుకోవడం విశేషం. గురుకుల పాఠశాలలో 64 మంది పరీక్షలు రాయగా అందరు ఉత్తీర్ణులైనారు. బి.నాగవైష్ణవి 583, జె.శ్రీజ 581, పి.మోక్షజ 579 మార్కులు సాధించారు. 570కి పైగా మార్కులను 14 మంది విద్యార్థులు సాధించినట్లు ప్రిన్సిపాల్ తమ్మి దిలీప్‌కుమార్ తెలిపారు. గిర్నితండాలోని జ్యోతిబాపూలే గురుకులంలో 74 మందికి అందరూ ఉత్తీర్ణులు కాగా ఎం. వైష్ణవి 575, పి.మన్విత 575, సీహెచ్.లావణ్య 568 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ స్నేహలత తెలిపారు. కొడకండ్ల ఉన్నత పాఠశాలలో 26 మంది 26 మంది ఉత్తీర్ణులు కాగా గులాం సాధిక్ 568 మార్కులు సాధించాడు. ఏడునూతుల ఉన్నత పాఠశాలలో 31 మంది 31, మొండ్రాయి ఉన్నత పాఠశాలలో 33కు 33 మంది, కస్తూరిబాలో 40కి 40, తెలంగాణ మోడల్ స్కూల్‌లో 91 మందికి 90 మంది ఉత్తీర్ణులైనారు. పదో తరగతిలో కొడకండ్ల మండలం 99.7 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ గ్రేస్‌కేజీయారాణి తెలిపారు.


తరిగొప్పులలో..



బి.రవళి అఖిల్ తేజ శ్రీలత

తరిగొప్పుల: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో మండలంలో వంద శాతం ఉత్తీర్ణత నమోదయ్యింది.113 మంది పదో తరగతి విద్యార్థులు ఉండగా అందులో 59 మంది బాలురు, 54 మంది బాలికలు ఉన్నారు. మండకేంద్రంలో ప్రవేట్ పాఠశాల విద్యార్థిని బి.రవళి 554 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. స్థానిక పీఎంశ్రీ జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థి ఆలేటి అఖిల్ తేజ 543 మార్కులు, కేజీబీవీ విద్యార్థిని బానోత్ శ్రీలత 537 మార్కులు సాధించారు.

పాలకుర్తిలో..



త్రిజ

పాలకుర్తి టౌన్: పదో తరగతి ఫలితాల్లో మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. మండలంలో 99శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ పోతుగంటి నర్సయ్య తెలిపారు. మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థిని మాదాసి తరుణి 573 మార్కులు సాధింగా, గూడూరు ఉన్నత పాఠశాల విద్యార్థిని త్రిజ 564 మార్కులు సాధించారు. వావిలాల ఉన్నత పాఠశాల విద్యార్థిని పాము శృతి 562 మార్కులు, ఈరవెన్ను ఉన్నత పాఠశాలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ తెలిపారు.

జఫర్‌గఢ్ మండలంలో..



హేమ మౌనశ్రీ ఎర్ర అర్చన

జఫర్‌గఢ్: ఎస్సెస్సీ ఫలితాల్లో మండలంలోని హిమ్మత్‌నగర్, కూనూర్, తిమ్మంపేట, ఉప్పుగల్లు పాఠశాలలు మినహా అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, మోడల్ స్కూల్, కస్తూర్బా, సోషల్ వెల్ఫేర్ గురుకుల విద్యాలయాల విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించారు. మొత్తం మండలంలోని 418 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 412 మంది ఉత్తీర్ణత సాధించారు. సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలకు చెందిన పయ్యారపు హేమ 571 మార్కులు , జెడ్పీహెచ్‌ఎస్ తమ్మడపల్లి (జి) ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని చిలువేరు మౌనశ్రీ 567 మార్కులు సాధించింది. అలాగే హిమ్మత్‌నగర్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎర్ర అర్చన 566 మార్కులు, మోడల్ స్కూల్ విద్యార్థిని గొలుసుల అభిజ్ఞశ్రీ 560 మార్కులు, కూనూర్ పాఠశాల విద్యార్థిని ఇ.నైతిక 561 మార్కులు, కస్తూర్బా విద్యార్థిని బి.వైష్ణవి 560 మార్కులు సాధించారు. కాగా, మారుమూల గ్రామమైన తమ్మడపల్లి (జి) ఉన్నత పాఠశాల నుంచి 16 మంది విద్యార్థులకు గాను మండలంలోనే ద్వితీయ స్థానాన్ని సాధించగా మిగతా 11 మంది విద్యార్థులు 500పైగా మార్కులు సాధించి తమ ప్రతిభను చాటారు. హిమ్మత్‌నగర్, కూనూర్ పాఠశాలల నుంచి ఇద్దరు చొప్పున, తిమ్మంపేట, ఉప్పుగల్లు పాఠశాలల నుంచి ఒక్కరు చొప్పున 6 గురు విద్యార్థులు ఫెయిల్ అయ్యారు.

బచ్చన్నపేటలో..



బి.హర్షవర్ధన్ బి.వైష్ణవి స్పందన

బచ్చన్నపేట: మండలంలోని 10 ప్రభుత్వ, మూడు ప్రైవేట్, కస్తూర్బాగాంధీ, ఆదర్శ పాఠశాలల్లో మొత్తం 413 మంది పదో తరగతి విద్యార్థులు ఉన్నారు. బుధవారం వెలువడిన ఫలితాల్లో పోచన్నపేట-1, మోడల్ స్కూల్-1, బచ్చన్నపేట సెకండరీ పాఠశాలలో-5, పడమటికేశ్వాపూర్‌లో ఒకరు చనిపోగా మొత్తం 8 మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారు. 405 మంది పాస్ అయ్యారు. మండల టాపర్లుగా బిషప్ తుమ్మబాల పాఠశాల విద్యార్థి పల్లవు స్పందన-555, టి.సృజన 548, పడమటికేశ్వాపూర్ గ్రామ సెకండరీ పాఠశాల విద్యార్థి బి.హర్షవర్దన్-548, ఆదర్శ పాఠశాల విద్యార్థి బొలుగుల వైష్ణవి-546 మార్కులను సాధించారు. కాగా, ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను హెచ్‌ఎంలు, ఉపాధ్యాయ బృందం అభినందించింది.

నర్మెటలో..



సాయి వంశీ

నర్మెట: మండలంలో ఐదు ఉన్నత పాఠశాలలు, మోడల్ స్కూల్, ఎస్టీ బాలికల ఆశ్రమ పాఠశాల, కేజీబీవీ, టీఎస్‌డబ్ల్యూఆర్ తోపాటుగా సెయింట్ ఆన్స్ ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయి. మొత్తం బాలురు 122 మంది, బాలికలు 246 మంది పరీక్షలకు హాజరుకాగా 121 బాలురు, 245 మంది బాలికలు ఉత్తీర్ణతను సాధించగా ఉత్తీర్ణత 99.46 శాతంగా నమోదైంది. మోడల్ స్కూల్ విద్యార్థి ఆరె సాయి వంశీ 573 మార్కులు, టీఎస్‌డబ్ల్యూర్ పాఠశాల విద్యార్థిని బి. శ్రావణి 571, సెయింట్ ఆన్స్ విద్యార్థి ఎ.రజనీకాంత్ 555 మార్కులు సాధించారు. కాగా, టీఎస్‌డబ్ల్యూఆర్ (బాలికలు) సిద్దిపేట జిల్లా చేర్యాలలో నిర్వహిస్తుండటం గమనార్హం.

రఘునాథపల్లిలో..



శాగ కిరణ్మయి అరూరి మానస

రఘునాథపల్లి: పదో తరగతి ఫలితాల్లో మండలంలోని ఖిలాషాపూర్ ఉన్నత పాఠశాల సత్తా చాటింది. పాఠశాలకు చెందిన శాగ కిరణ్మయి 547 మార్కులతో మండల టాపర్‌గా నిలవగా, ఇదే పాఠశాలకు చెందిన అరూరి మానస 529 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచిందని ఎంఈఓ రఘునందన్‌రెడ్డి, హెచ్‌ఎం భారత రవీందర్ తెలిపారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, కస్తూర్బా, మోడల్ స్కూల్‌తో పాటు నాలుగు ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 405 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 398 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. కేవలం ఏడుగురు విద్యార్థులు ఫెయిలయ్యారు.

స్టేషన్‌ఘన్‌పూర్‌లో..



హాసిని తేజస్విని షేక్ జైనబ్

స్టేషన్‌ఘన్‌పూర్: పదో తరగతి ఫలితాల్లో స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన మొత్తం విద్యార్థులు 98.96 శాతం ఉత్తీర్ణత సాధించారు. మండలంలో మొత్తం 21 పాఠశాలలు ఉండగా అందులో జిల్లా పరిషత్ పాఠశాలలకు ఏడు, ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏడు, ప్రైవేటు పాఠశాలలు ఏడు ఉన్నాయి. మొత్తంగా 965 మంది విద్యార్థులు పదవ తరగతి వార్షిక పరీక్షలకు హాజరుకాగా అందులో 955 మంది ఉత్తీర్ణత సాధించారు. బాలురు 479 మంది పరీక్షకు హాజరుకాగా 471 మంది ఉత్తీర్ణత సాధించగా, బాలికలు 486 మంది పరీక్ష రాయగా 484 మంది ఉత్తీర్ణులయ్యారు. మండల పరిధిలో మహాత్మా జ్యోతిరావుపూలే బాలికల పాఠశాలకు చెందిన హాసిని(575), సేయింట్ మేరీస్ హైస్కూల్‌కు చెందిన తేజస్విని 575 మార్కులతో మండల టాపర్లుగా నిలిచారు. కాగా స్థానిక ప్రభుత్వ మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలకు చెందిన షేక్ జైనబ్ 574 మార్కులు, ఆవుల కీర్తన 564, తసీఫా షరీఫ్ 563, స్టేషన్‌ఘన్‌పూర్ జెడ్పీఎస్ఎస్ నుంచి అక్షర నందీశ్వరి 570, ఒయసిస్ స్కూల్ నుంచి వంశీ 565, సేయింట్‌థామస్ హైస్కూల్ నుంచి వి.రాహుల్, అఖిలేష్ 564 మార్కులు సాధించారు. మండల పరిధిలోని 21 పాఠశాలల్లో 14 పాఠశాలలు వంద శాతం ఉత్తీర్ణత సాధించాయి. చిల్పూరు మండలం నుంచి జెడ్పీఎస్ఎస్ మల్కాపూర్‌కు చెందిన ఊరడి సింధు 556 మార్కులు సాధించింది. అదేవిధంగా మల్కాపూర్ జ్యోతినికేతన్ పాఠశాల నుంచి లిఖిత్ 569, కారుణ్య శ్రీ 563 మార్కులు సాధించారు.

లింగాలఘణపురంలో..



నర్సింగ రిషిత బి.శ్రీకారుణ్య

లింగాలఘణపురం: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో మండలం జిల్లాలో 99.4 శాతం ఉత్తీర్ణతతో ప్రథమ స్థానంలో నిలిచినట్లు ఎంఈఓ విష్ణుమూర్తి తెలిపారు. మండలంలోని 10 ప్రభుత్వ 2 ప్రైవేట్ పాఠశాలల్లో మొత్తం 334 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరు కాగా 332 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 99.4 శాతంతో జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచినట్లు వివరించారు. అందులో మోడల్ స్కూల్ విద్యార్థిని 566 మార్కులతో ప్రథమ స్థానం నర్సింగ రిషిత, కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థిని 565 బి.శ్రీకారుణ్య ద్వితీయ స్థానం సాధించారు. కాగా మండల కేంద్రంలోని నెల్లుట్ల, నవాబుపేట, కుందారం, చీటూరు, వనపర్తి, జీడికల్, మండల కేంద్రంలోని మోడల్ స్కూల్, కస్తూర్బా గాంధీ పాఠశాల, ప్రైవేట్ పాఠశాలలు పీవీఆర్, ఎస్‌పీఆర్ పాఠశాలల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించగా లింగాలఘణపురం, క్లెం పాఠశాలల్లో ఒక్కొక్కరు ఫేయిల్ అయ్యారు. జిల్లాలో పదో తరగతి పరీక్ష ఫలితాల్లో మండలాన్ని ప్రథమ స్థానంలో నిలిచే విధంగా కృషి చేసిన ఉపాధ్యాయలను ఎంఈఓ విష్ణుమూర్తి అభినందించారు.

దేవరుప్పులలో..



జి.కేజీయా కె. సిద్దార్థ

దేవరుప్పుల: పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో మండల టాపర్‌గా ప్రైవేట్‌పాఠశాలలు కై వసం చేసుకోగా 11ప్రభుత్వ పాఠశాలల్లో ఈసారి ఉత్తీర్ణత శాతం పెరిగింది. మండలంలోని ప్రైవేట్‌శాలలు వంద శాతం ఉత్తీర్ణత సాధించగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 361 మందికి గాను ఐదుగురు ఉత్తీర్ణత సాధించలేకపోయారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో చిన్నమడూరు హైస్కూల్‌కు చెందిన విద్యార్థిని గడ్డం కేజీయా 546 మార్కులు, కామారెడ్డిగూడెం హైస్కూల్ విద్యార్థిని మూడ ఐశ్వర్య 543, ధర్మాపురం హైస్కూల్ విద్యార్థి వాంకుడోత్ దినేష్ 543, కస్తూర్బా హాస్టల్‌లో డి.కవిత 507 మార్కులు సాధించారు. అలాగే మండల కేంద్రంలోని శ్రీసాయి ప్రశాంతి విద్యానికేతన్‌లో కె.సిద్దార్థ 570, కడవెండి జాన్ బ్రిట్టో హైస్కూల్ విద్యార్థి జె.సంజయ్ 549మార్కులతో ప్రతిభ కనబర్చారు.

‘ఏకశిల పబ్లిక్ స్కూల్’ ప్రభంజనం



విద్యార్థులతో పాఠశాల యాజమాన్యం

జనగామ రూరల్: పదో తరగతి ఫలితాలలో ఏకశిల పబ్లిక్ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రభంజనం సృష్టించారని పాఠశాల డైరెక్టర్ ఇందిన, సెక్రెటరీ ఉపేందర్ రెడ్డి తెలిపారు. వై.శృతి కీర్తన 585 మార్కులు, వై.లిఖిత 585, ఏ.యశ్వంత్ 583, ఎం. సహస్ర 583, రైజియావల్సియ 581, బి. సాచేత్ 579,బి. సంజన 577, ఎం.సాయి ప్రణవి 577, . ఇషాంత్ 576 వి.దీక్షిత 575, కె.దీక్షిత 575, ఏ.చందన 575, సీహెచ్.రిషికారెడ్డి 575, టి.సహస్ర 574, బి.రాకేష్ 573, ఆర్.వైష్ణవి 573, ఎం ఉషశ్రీ 571, ఎం వరుణ్ 570 మార్కులు సాధించినట్లు చెప్పారు.

‘అగాపే గుడ్ షెఫర్డ్’ జయకేతనం



ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు

జనగామ రూరల్: పదో తరగతి ఫలితాల్లో అగాపే గుడ్ షెఫర్డ్ పాఠశాల విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించారని పాఠశాల డైరెక్టర్ కేఎం జాన్ తెలిపారు. పాఠశాలలో టి.ఆదిత్య 536 మార్కులతో మొదటి స్థానంలో నిలిచారన్నారు. పాఠశాల యాజమాన్యం తల్లితండ్రి లేనటువంటి విద్యార్థిని చేరదీసి విద్యాబుద్ధులు నేర్పించగా పాఠశాలకు మంచి పేరును తీసుకొచ్చినటువంటి ఆదిత్యను డైరెక్టర్ జాన్, కరస్పాండెంట్ జయమణి తదితరులు అభినందించారు.

సెయింట్‌పాల్స్ విద్యార్థుల విజయదుందుభి



విద్యార్థులతో యాజమాన్యం

జనగామ రూరల్: పట్టణ కేంద్రంలోని నెహ్రూ పార్క్ వద్ద గల సెయింట్ పాల్స్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పది ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి విజయదుందుభి మోగించారని హెచ్‌ఎం రెవరెండ్ ఫాదర్ ఎస్.మరియ జోసఫ్ తెలిపారు. కాగా, ఏ.వర్షిత 600కు మార్కుల గాను 575 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచిందన్నారు. పాఠశాలలో 140 మంది విద్యార్థులకు 102 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారిని ఉపాధ్యాయులు అభినందించారు.

సెయింట్‌మేరీస్ విజయఢంకా



విద్యార్థులను అభినందిస్తున్న యాజమాన్యం

జనగామ రూరల్: పదో తరగతి ఫలితాల్లో పట్టణంలోని హైదరాబాద్ రోడ్ సెయింట్ మేరీస్ పాఠశాల విజయఢంకా మ్రోగించింది.145 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 145 మంది విద్యార్థులు పాసై 100 శాతం ఉత్తీర్ణతను సాధించారు. ఎం.మనోహర్ 578 మార్కులు, టి. సుస్మితా 577, వి. సంజయ్ 575, జి.వర్ష 574, ఆర్.విశాలాక్షి 573 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ జైమోన్ థామస్ మాట్లాడుతూ జిల్లాలోనే అత్యధిక మార్కులు తమ విద్యార్థులుసాధించారని చెప్పారు. కాగా, ప్రతిభ చాటిన విద్యార్థులను ప్రిన్సిపల్, పాఠశాల ఇన్‌చార్జ్ పల్లా జైపాల్ రెడ్డి, రంగరాజు ప్రసాద్, లింగ స్వామి, శ్రీనివాస్, శ్రీధర్, మైకేల్, రాజిరెడ్డి, క్రాంతి, జ్యోతిలక్ష్మి, డేవిడ్, ఉపాధ్యాయలు అభినందించారు.

వేతనాలు ఇచ్చి ఆదుకోండి

కొడకండ్ల/నర్మెట: నాలుగు నెలలుగా వేతనాలు అందక కుటుంబాల పోషణ భారంగా మారిందని, ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న తమకు వేతనాలు ఇప్పించి ఆదుకోవాలని ఉపాధిహామీ సిబ్బంది కోరారు. ఈ మేరకు అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌కు బుధవారం వినతిపత్రం సమర్పించారు. మండల పరిషత్ కార్యాలయానికి వచ్చిన ఆయనకు ఏపీఏ కుమారస్వామితో పాటు టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు కలిసి తమ గోడును వెల్లబోసుకున్నారు. అనంతరం కార్యాలయంలో రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు, ఎస్‌బీఎంలో చేపట్టాల్సిన పనులపై అదనపు కలెక్టర్ సమీక్షించి చెరువుముందు తండాలో ఇందిరమ్మ ఇళ్ల వెరిఫికేషన్‌ను పరిశీలించారు.

ఈజీఎస్ సిబ్బంది పెన్‌డౌన్

నర్మెట: తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఈజీఎస్ సిబ్బంది బుధవారం పెన్‌డౌన్ కార్యక్రమం నిర్వహించి ఎంపీడీఓ బోడపాటి అరవింద్ చౌదరికి వినతి పత్రం అందజేశారు. పేస్కేలు అమలు చేయడం తోపాటు పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలని, తమ న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఆయనను కోరారు. లేనిచో నిరసన కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా వారు తెలిపారు.

ఫ్లెక్సీల విషయంలో పక్షపాత ధోరణి సరికాదు

స్టేషన్‌ఘన్‌పూర్: ఘన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఏర్పాటు చేస్తున్న ఫ్లెక్సీల విషయంలో మున్సిపాలిటీ అధికారులు, సిబ్బంది అధికార కాంగ్రెస్ పార్టీకి వత్తాసుగా పక్షపాత ధోరణితో బీఆర్ఎస్ ఫ్లెక్సీలను తొలగించడం ఏమాత్రం సరికాదని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్‌గౌడ్, పార్టీ జిల్లా నాయకుడు కనకం గణేష్ అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులుగా నిష్పక్షపాతంగా పనిచేయాలని, అందరికీ సమన్యాయం చేయాలని కోరుతూ స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌కు బీఆర్ఎస్ నాయకులు బుధవారం వినతిపత్రం అందించారు. బీఆర్ఎస్ నాయకులు మారెపల్లి ప్రసాద్, చింత శ్రీను పాల్గొన్నారు.

ఉద్యోగులకు విరమణ తప్పదు

స్టేషన్‌ఘన్‌పూర్: ప్రభుత్వ ఉద్యోగులకు ఉద్యోగ విరమణ తప్పదని, ఏ శాఖలోనైనా విధి నిర్వహణలో ఉత్తమంగా పనిచేసిన వారికి సమాజంలో సరైన గుర్తింపు లభిస్తుందని డీఎంహెచ్ఓ మల్లికార్జున రావు అన్నారు. స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యుడిగా సేవలు అందించిన డాక్టర్ ఆనందరావు పదవీవిరమణ సన్మానోత్సవ కార్యక్రమాన్ని బుధవారం ఆస్పత్రి ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భం

సంక్షిప్త సమాచారం

గా డాక్టర్ ఆనందరావు, ప్రియదర్శిని దంపతులను వైద్యులు, వైద్య సిబ్బంది ఘనంగా సన్మానించారు.

సమస్యల పరిష్కారంలో ఐఎన్‌టీయూసీ ముందంజ

బచ్చన్నపేట: విద్యుత్ ఉద్యోగులు, కార్మికుల సమస్యల పరిష్కారంలో ఐఎన్‌టీయూసీ 327 యూనియన్ ముందంజలో ఉందని రాష్ట్ర సీనియర్ వర్కింగ్ ప్రసిడెంట్ నీలం ఐలేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్ ఆవరణలో ఆయనజెండావిష్కరణ చేసి మాట్లాడారు. కార్మికులు, ఆర్టిజన్ కార్మికుల, అన్‌మ్యాండ్ వర్కర్స్ సమస్యలు పరిష్కారంలో యూనియన్ ఎప్పుడూ ముందంజలో ఉంటుందని తెలిపారు.

బసవేశ్వరుని ఆదర్శాలే ఆచరణీయం

పాలకుర్తి టౌన్: గొప్ప సంఘ సంస్కర్త, సమసమాజ స్థాపకుడు బసవేశ్వరుని ఆదర్శాలే దేశానికి సదా ఆచరణీయమని సోమనాథ కళా పీఠం అధ్యక్షుడు డాక్టర్ రాపోలు సత్యనారాయణ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సోమనాథ కవి స్మృతి వనంలో సోమనాథ కళాపీఠం, సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో బసవేశ్వరుని జయంతిని ఘనంగా నిర్వహించారు. బసవ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. డాక్టర్ మార్గం లక్ష్మీనారాయణ, దేవస్థానం అర్చకులు దేవగిరి లక్ష్మన్న, డీవీఆర్‌శర్మ, ఓం ప్రకాష్, దాసరి యాకయ్య, కూరపాటి సుదర్శన్, సింగ నాగరాజు పాల్గొన్నారు.

శ్రీశ్రీ జయంతి వేడుకలు

జనగామ: మహా కవి శ్రీశ్రీ జయంతి వేడుకలను శ్రీశ్రీ కళావేదిక జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్కాలర్ గ్రామర్ స్కూల్‌లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ శ్రీశ్రీ సృజించిన కవిత్వం సమసమాజ నిర్మాణానికి పునాదులు వేస్తుందన్నారు. జిల్లా అధ్యక్షుడు లగిశెట్టి ప్రభాకర్, కళాకారులు పాల్గొన్నారు.

అభివృద్ధి పేరిట భూములు లాక్కోవడం తగదు

దేవరుప్పుల: గత ప్రభుత్వాలు నిరుపేదలకు గూడు కల్పన కోసం భూ పంపిణీ చేస్తే ప్రస్తుత ప్రభుత్వం అభివృద్ధి పేరిట ఆ లబ్దిదారుల భూములను లాక్కోవడం తగదని జస్టిస్ మూమెంట్ ఆఫ్ ఇండియా(జెఎంఐ) కమిటీ సభ్యుడు కన్నారపు పరశురాములు అన్నారు. బుధవారం చిన్నమడూరు రెవెన్యూ పరిధి రంబోజీగూడెం గ్రామ పరిధి నక్కలకుంట ఏరియాలో పేదలకు పంచిన భూమిలో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణంతో నష్టపోతున్న రైతులతో జేఎంఐ కమిటీ ప్రతినిధులు సమావేశం నిర్వహించిన అనంతరం క్షేత్రస్థాయి సందర్శన చేపట్టారు. ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఈరెంటి విజయ్‌కుమార్, జెఎంఐ రాష్ట్ర కోఆర్డినేటర్ కొమ్ముల సురేందర్ పాల్గొన్నారు.

రైతుల సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వాలు

రఘునాథపల్లి: ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చి, గద్దెనెక్కాక రైతుల సంక్షేమాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విస్మరించాయని సీపీఐ మండల కార్యదర్శి కావటి యాదగిరి ఆరోపించారు. బుధవారం మండలంలోని ఇబ్రహీంపూర్‌లో చింత యాదగిరి అధ్యక్షతన జరిగిన సీపీఐ మహాసభలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపూర్ గ్రామశాఖ కార్యదర్శిగా పండుగ మల్లేష్, సహాయ కార్యదర్శిగా చింత యాదగిరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదే విధంగా దాసన్నగూడెం గ్రామశాఖ కార్యదర్శిగా కోమటి రెడ్డి నర్సిరెడ్డి, సహాయ కార్యదర్శిగా జేరిపోతుల దేవస్వామిలను ఎన్నుకున్నారు.

సంజీవకు శ్రీకాంతాచారి అవార్డు

లింగాలఘణపురం: మండల కేంద్రానికి చెందిన గాయకుడు, కవి గట్టగల్ల సంజీవ శ్రీకాంతాచారి మెమొరబుల్ అవార్డును అందుకున్నారు. బుధవారం హైదరాబాద్‌లో నింగి నేల నేను సహితం సంస్థ ఆధ్వర్యంలో అందజేసిన అవార్డును శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మ, దరువు అంజన్న చేతుల మీదుగా అందుకున్నారు.

నిందితుల రిమాండ్

రఘునాథపల్లి: గోవర్ధనగిరిలో కాగితోజు ప్రేమలత (25) కుటుంబ సభ్యుల వేధింపులు తాళలేక పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న కేసులో భర్త, మరిదిని బుధవారం రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై నరేష్ తెలిపారు. గ్రామానికి చెందిన చిలువేరు వెంకటయ్య-ఎల్లమ్మ దంపతుల కూతురు ప్రేమలత (25) అదే గ్రామానికి చెందిన కాగితోజు రాజులు ప్రేమించుకోగా .. నాలుగు సంవత్సరాల క్రితం ప్రేమ వివాహం జరిగింది. వీరికి మూడేళ్ల కుమార్తె జాన్వికా, ఏడు నెలల బాబు ఉన్నారు. కొన్నాళ్లుగా ఇంట్లో కుటుంబ సభ్యులతో గొడవలు జరుగుతున్నాయి. దీంతో జీవితంపై విరక్తి చెందిన ప్రేమలత ఈ నెల 28 ఇంట్లో పురుగుల మందు ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి తండ్రి వెంకటయ్య ఫిర్యాదు మేరకు మృతురాలి భర్త రాజు, మరిది నాగరాజులను రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

మేడే జెండా గద్దె కూల్చడం సరికాదు

పాలకుర్తి టౌన్: మేడే సందర్భంగా మండల కేంద్రంలోని రాజీవ్‌చౌరస్తాలో నిర్మించిన అమర వీరుల స్మృతి చిహ్నాన్ని కొందరు కాంగ్రెస్ నేతలు కూల్చివేయడాన్ని సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ జిల్లా కార్యదర్శి గుమ్మడిరాజుల సాంబయ్య తీవ్రంగా ఖండించారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ ఘటనపై ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి స్పందిచాలన్నారు.

‘బాలయేసు’ విద్యార్థుల విజయకేతనం



కె.అర్జున్ వై.హరిత ఎం. స్పందన

దేవరుప్పుల: మండల కేంద్రంలోని బాలయేసు ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు పదో తరగతి వార్షిక పరీక్ష ఫలితాల్లో జిల్లా, మండల టాపర్‌గా అత్యుత్తమ ఫలితాలు సాధించి విజయకేతనం ఎగురవేశారు. మండల కేంద్రంలో బాలయేసు హైస్కూల్ కరస్పాండెంట్ బ్రదర్ జేసురాజు మాట్లాడుతూ తమ పాఠశాల నుంచి 46 మంది విద్యార్థులు పరీక్ష రాయగా వంద శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. 38 మంది 500పై మార్కులు సాధించగా కొత్తోజు అర్జున్ 579 మార్కులతో జిల్లా ద్వితీయ స్థానంతోపాటు, మండల టాపర్‌గా నిలిచారన్నారు. అలాగే మండల ద్వితీయ స్థానం యేల హరిత 571, తృతీయ స్థానం మామిండ్ల స్పందన 570 సాధించారన్నారు. బి.కీర్తన 563, ఎండీ ఆసీయా 563, బి.సిద్దార్థ 562, ఎస్.తరుణి 562, జె.దీపశ్రీ 556, ఎండీ తన్వీన్ 556, వి.సాయి వర్షిత్ 556, ఎం.రాజేష్(554), జి.శృతి(553) మార్కులు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారిని ఉపాధ్యాయ బృందం అభినందించింది.

పేదల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

చిల్పూరు: పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయమని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. పల్లగుట్ట గ్రామంలో రూ.కోటి 19 లక్షల నిధులతో నిర్మిస్తున్న సీసీ రోడ్ల పనులను ఎమ్మెల్యే బుధవారం ప్రారంభించారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన బొడ్రాయి విగ్రహ ప్రతిష్ఠ, ధ్వజ స్తంభ ప్రతిష్ఠాపన ఉత్సవాల్లో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన 16 నెలల్లో రూ.కోటి 19 లక్షల నిధులు అందించానని, త్వరలోనే మరో రూ.కోటి నిధులు అందిస్తానన్నారు. ప్రస్తుతం గ్రామానికి 50 ఇందిరమ్మ ఇళ్ల మంజూరయ్యాయని, త్వరలో మరో 50 ఇళ్లు మంజూరయ్యేలా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో చిల్పూరు ఆలయ కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, ఏఎంసీ చైర్‌పర్సన్ జూలుకుంట్ల లావణ్య, తహసీల్దార్ సరస్వతి, ఎంపీడీఓ శంకర్‌నాయక్, నాయకులు, అధికారులపాల్గొన్నారు. అలాగే మల్కాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న దుర్గామాత విగ్రహ ప్రతిష్ఠాపనలో ఎమ్మెల్యే పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పశువులకు టీకాలు వేయించాలి

పాలకుర్తి: పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని మండల పశు వైద్యాధికారి డి.అశోక్ రెడ్డి రైతులకు సూచించారు. బుధవారం మండలంలోని రాఘవపురం గ్రామంలో 186 పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాషా, గోపాల మిత్రలు మధు, వెంకట్‌రెడ్డి, పాల్గొన్నారు.